GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం- డిసెంబర్ 31-2023 పేజీలు : 5

టీ మీడియా కథనానికి కలెక్టర్ స్పందన

బిఆర్ఎస్ కార్పొరేటర్ అక్రమ రెగ్యులలైజేషన్ రద్దు

టి మీడియా, డిసెంబర్ 30,ఖమ్మం:
టి మీడియా లో అదారాలు తో బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు భార్య కార్పొరేటర్ శ్రీవిద్య 59 జీవో క్రింద చేయించు కొన్న రిజి స్టేషన్ బాగోతం కలక్టర్ స్పదించారు.నగరం బైపాస్ రోడ్డు రామాలయం వద్ద షెడ్ స్ట్రక్చర్‌లో రెండు గదులు, హాల్ నిర్మాణం తమకు సంబంధం లేని ఆస్థిని వేరోక ఆస్థికి సంబంధించిన ఆధారాలతో విచారణ అధికారిని తప్పుదోవ పట్టించి ప్రభుత్వ ఉత్తర్వునెం.59 క్రింద అక్రమంగా 415 గజాల విలువైన ప్రభుత్వ భూమని ప్రభుత్వ ధర చెల్లించి రిజిస్ట్రేన్ ద్వారా క్రమబద్దీకరణ చేయించుకున్న కార్పోరేటర్ పగడాల శ్రీవిద్య భర్త పగడాల నాగరాజు రిజిస్ట్రేషన్‌ను రద్దుపరచి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి విలువైన ప్రభుత్వ భూమని స్వాధీనం చేసుకొన రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఒక ప్రకటనలతో తెలిపారు.

దరఖాస్తులు అమ్మకాలపై

సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

- ప్రజా పాలన దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు
- అవసరమైనన్ని దరఖాస్తులు
- అందుబాటులో ఉంచాల్సిందే
- రైతుభరోసా, పింఛన్లపై అపోహలొద్దు
- పాత లబ్ధిదారులందరికీ యథాతథంగా లబ్ధి
- కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారే
- దరఖాస్తు చేసుకోవాలి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్ :
ప్రజా పాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధి పొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజల్లో స్పందనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేకుండా అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవాలనుకునేవారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన క్యాంపుల్లో దరఖాస్తుదారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు మరోసారి స్పష్టంగా సూచించారు.

వాస్తవ పరిస్థితులు

ప్రజలకు వివరించేందుకు క్షేత్ర సందర్శనలు

- డిప్యూటీ సీఎం మల్లు బట్టీ విక్రమార్క

టి మీడియా, డిసెంబర్ 30, మణుగూరు :
భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతో ప్రణాళికా బద్ధంగా ముందుచూపుతో అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా మణుగూరు జూనియర్ కళాశాలకు (11.35) కు చేరుకున్న ఆయన బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యుతాశాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులు పరిశీలిస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే గత ప్రభుత్వం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా శ్వేతపత్రం విడుదుల చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు, బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయినట్లు చెప్పారు. మనిషి మనుగడకు విద్యుత్తో విడదీయరాని సంబంధం ఏర్పడిందని, లోతుగా అధ్యయనం చేస్తూ సమస్యలను అధిగమించి సమాజానికి మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ, పౌర సమాజ లక్ష్యాలను సాధించడానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నామని చెప్పారు. పర్యావరణ సమస్య రాకుండా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాల్సి ఉండగా సబ్ క్రిటికల్ సాంకేతికతను వినియోగించడం వల్ల రా మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు పర్యావరణ సమస్యలతో భారం పడినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో జరిగిన అంకెలు, సంఖ్యల సమాచారం చాలా ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, లెక్కలు చూస్తుంటే చాలా ఆందోళనకరంగా, ఆశ్చర్యంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి 7259 కోట్లు రూపాయలు మాత్రమే బకాయిలున్నాయని చెప్పారు. కేవలం తొమ్మిదిన్నర సంవతష్టరాల్లో విద్యుత్రంగం 81516 కోట్లు రూపాయలు అప్పులు చేశారని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని అప్పులు తెచ్చారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు 28842 కోట్లు వెరసి మొత్తం 1,10,358 కోట్లు అప్పులున్నట్లు చెప్పారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చామని చెప్పిన లెక్కలు చూస్తుంటే భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారని చెప్పారు. విద్యుత్ కొనుగోలు కోసం 30406 కోట్లు రూపాయలు వెచ్చించారని, అలాగే సింగరేణికి కట్టాల్సిన విద్యుత్ బకాయిలు 19431 కోట్లు, జెన్కోకు 9743 కోట్లు, మొత్తం విద్యుత్ కొనుగోలు బకాయిలు 59580 ఉన్నట్లు చెప్పారు. పీకల్లోతు అప్పుల్లో ముంచిన రాష్ట్రాన్ని తిరిగి ట్రాక్మద పెట్టాలంటే లోతుగా అధ్యయనం చేస్తూ ఉన్న సమస్యలను అదిగమిస్తూ ముందుకు పోతూ సమాజానికి మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసం, వనరులను ప్రజలు అభివృద్ధికి వినియోగించడానికి మనందరం కల్సి కట్టుగా ప్రణాళికా బద్ధంగా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతకు ముందు విద్యుత్ ప్లాంటు యొక్క నిర్వహణతీరును పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు.ఈ సమావేశంలో విద్యుత్ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలి మురుత్జా రిజ్వి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి క్రిష్ణభాస్కర్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్నాయక్, మాజి శాసనసభ్యులు పోదెం వీరయ్య, సిఈలు పప్పుల రత్నాకర్, బిచ్చయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, డిసెంబర్ 30, పెద్దపల్లి:
పెద్దపల్లి పట్టణ కేంద్రానికి చెందిన 8వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యం.లక్ష్మీకాంత్ ప్రజాపాలన దరఖాస్తు పూర్తి చేసి అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆశతో ఎదురుచూసిన ప్రజలకు మొండిచేయి మిగిలిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంతన్న సమక్షంలో ప్రజా పాలన వలన ప్రజలకు మేలే జరుగుతుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలపై గిట్టని వారు లేనిపోని చెడు పుకార్లు చేస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు. రాబోయే మూడు నెలల్లో ఆరు గ్యారంటీ పథకాల అమలుకు పూర్తి స్థాయిలో చర్యలు పూర్తవుతాయన్నారు. పట్టణ ప్రజలు సంయమనం పాటించాలని కోరారు.

మహర్షి వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :
అయోధ్య ఎయిర్‌పోర్టుకు మహర్షి వాల్మీకి ఎయిర్‌పోర్టు గా నామకరణం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ వాల్మీకి సంఘ ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కావలి బాలస్వామి నాయుడు, తెలంగాణ వాల్మీకి సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ అయోధ్య ధామ్'గా కొత్త పేరు ప్రకటించినప్పటికీ తిరిగి 'మర్యాద పురుషోత్తం శ్రీరామ్ అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయం' గా పేరు మార్పు చేసి శనివారం కొత్తగా మహర్షి వాల్మీకి విమానాశ్రయాన్ని గా ప్రారంభించనున్న సందర్భంగా మోడీ కి ఆయనకు కృతజ్ఞతలతో పాటు శుభాకాంక్షలు తెలుపారు. జనవరి 22న జరుగుతున్న అయోధ్య రామ మందిర విగ్రహం ప్రతిష్ట భాగంలో అలాగే అయోధ్య రామమందిరంలో శ్రీమహార్షి వాల్మీకి మందిరాన్ని కూడా నిర్మించాలని కోరారు. వచ్చేనెల జరిగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వాల్మీకి బోయ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని జాతీయ సెలవు దినంగా అధికారికంగా ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వాల్మీకి సంఘం టౌన్ కార్యదర్శి ఎర్ర రవి నాయుడు, జిల్లా కార్యదర్శి బుసిరెడ్డి స్వామి,గణేష్ నాయుడు బోయలు, వాల్మీకి సంఘం తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

- రిటైర్డ్ ఉద్యోగుల సదస్సులో మంత్రి తుమ్మల

టి మీడియా, డిసెంబర్ 30,ఖమ్మం :
రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను క్యాబినెట్లో చర్చించి వాటిని పరిష్కరిస్తుందని వ్యవసాయ మరియు చేనేత శాఖామంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు . స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన విశ్రాంత ఉద్యోగుల సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు . గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరించిన విధంగా తమ ప్రభుత్వం ఉండదని ప్రభుత్వం ఏర్పాటులో మీ కృషి మరువలేనిదని అన్నారు . విశ్రాంత ఉద్యోగుల ఆకాంక్షల మేరకే పని చేస్తుందని ఉద్యోగులు కోరుకున్న విధంగా ప్రభుత్వ మార్పు జరిగిందని విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య కార్డుల సమస్య మరియు పెండింగ్ డి ఏల విడుదల నూతన పిఆర్సి తదితర సమస్యలను రాష్ట్ర నాయకులతో చర్చించి వాటిని తప్పక పరిష్కరిస్తుందని గత ప్రభుత్వ లాగా ఉద్యోగ వ్యతిరేక విధానాలను అమలు చేయదని అన్నారు . జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న నగదు రహిత వైద్యం నూతన పే రివిజన్ అమలు మొదటి తేదీనే ప్రతి నెల పెన్షన్ స్పెషల్ టీచర్ల సర్వీసును పెన్షన్కు వర్తింప చేసే విధంగా మరియు వైద్య ఖర్చుల బిల్లులు కొన్ని నెలలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపు 2021 మార్చి లోగా రిటైర్ అయిన ఉద్యోగుల ఆర్థిక రాయితీలను వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రిగారికి అందజేశారు . రాష్ట్ర సంఘ అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల అతి ప్రధాన సమస్య నగదు రహిత వైద్యం ఇది అత్యంత ప్రధాన సమస్య అని గ్రాత్యుటీ రికవరీ 15 సంవత్సరము నుండి 12 సంవత్సరమునకు తగ్గించాలని నగదు రహిత వైద్యం అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో అతిపెద్ద సంఘం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అయినది . రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ మాట్లాడుతూ స్పెషల్ టీచర్ల సర్వీసును ఆంధ్ర ప్రభుత్వం లాగా మన రాష్ట్రంలో కూడా ఆ సర్వీసును పెన్షన్ కు వర్తింప చేసే విధంగా చూడాలని నూతన ప్రభుత్వం పై ఎంతో ఆశగా ఉన్నామని తెలిపారు .జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న నగదు రహిత వైద్యం నూతన పే రివిజన్ అమలు మొదటి తేదీనే ప్రతి నెల పెన్షన్ స్పెషల్ టీచర్ల సర్వీసును పెన్షన్కు వర్తింప చేసే విధంగా మరియు వైద్య ఖర్చుల బిల్లులు కొన్ని నెలలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపు 2021 మార్చి లోగా రిటైర్ అయిన ఉద్యోగుల ఆర్థిక రాయితీలను వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి కి అందజేశారు . రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎర్నేని రామారావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర నాయకులతో చర్చించి వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని మొదటి తేదీనే పెన్షన్ చెల్లించే విధంగా ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే విధంగా చూడాలని కోరారు . ఈ సదస్సుకు ముందుగా గుడిపూడి శ్రీనివాసరావు మనవరాలు గుడిపూడి పాల్య ప్రదర్శించిన కూచిపూడి నాట్యం సబికులందరినీ ఆకట్టుకున్నది ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు . ఈ సదస్సులో మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ , జిల్లా కోశాధికారి వి సత్యనారాయణ , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు చంద్రమోహన్ , టీ జీవో రాష్ట్ర నాయకులు ఏలూరు శ్రీనివాస్ , విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు డీకే శర్మ , తాళ్లూరు వేణు , చెంచు రెడ్డి , జనార్ధన్ , వీరయ్య , సాంబశివరావు , దుర్గాదేవి , పూర్ణచంద్రరావు , కాజా మొయినుద్దీన్ , కూతురు కృష్ణమూర్తి , సి బాబురావు , ఎం సత్యనారాయణ , జగన్మోహన్రావు , రాధాకృష్ణ , వెంకట్ నారాయణ , జిల్లాలోని 14 మండల శాఖల బాధ్యులు మరియు ఈ సదస్సులో 800 పైగా విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

రాముడు హిందువులకే కాదు, ప్రపంచం మొత్తానికి చెందినవాడు

- నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా

టీ మీడియా, డిసెంబర్ 30, శ్రీనగర్:
రాముడు కేవలం హిందువులకే కాదని, ప్రపంచం మొత్తానికి చెందినవాడని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి కృషి చేసిన ప్రజలందరినీ ఆయన అభినందించారు. శనివారం ఏఎన్ఐ వార్తా సంస్థతో ఫరూక్ అబ్దుల్లా మాట్లాడారు. అయోధ్యలో రామాలయం ప్రారంభానికి సిద్ధమైందని, దీని నిర్మాణానికి కృషి చేసిన వారందరికీ అభినందనలు చెబుతున్నానని అన్నారు. 'రాముడు కేవలం హిందువులకు మాత్రమే చెందినవాడు కాదు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆయన చెందినవాడని నేను యావత్ జాతికి చెప్పాలనుకుంటున్నా. ప్రపంచంలోని ప్రజలందరికీ ఆయన ప్రభువు. ఇది పుస్తకాలలో రాసి ఉంది' అని తెలిపారు. కాగా, సోదరభావం, ప్రేమ, ఐక్యత, ఒకరికొకరు సహాయం చేసుకునే సందేశాన్ని శ్రీరాముడు ఇచ్చారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. 'ఆయన (రాముడు) సోదరభావం, ప్రేమ, ఐక్యత, ఒకరికొకరు సహాయం చేసుకోవాలన్న సందేశాన్ని ఇచ్చారు. మతం లేదా జాతితో సంబంధం లేకుండా అణగారిన ప్రజలను ఉద్ధరించాలని విశ్వవ్యాప్తంగా సందేశాన్ని ఇచ్చారు. ఈ ఆలయం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మన దేశంలో క్షీణిస్తున్న సోదరభావాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా నేను దేశ ప్రజలకు చెప్పాలనుకుంటున్నా. ఆ సోదరభావాన్ని కొనసాగించాలని ప్రతి ఒక్కరికీ నేను చెబుతున్నా' అని అన్నారు.



యస్.బి.ఐ.టి.లో నూతన సంవత్సర వేడుకలు

విద్యార్థులకు దిశనిర్ధేశం చేసిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ

టి మీడియా, డిసెంబర్ 30:ఖమ్మం:
యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను విద్యార్థులు మరియు అధ్యాపకుల సమక్షంలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన సంఘటనలను, అనుభవాలను జ్ఞాపకంగా చేసుకొని ముందుకు సాగాలని, నేర్చుకున్న అనుభవంతో ఈ సంవత్సరము భవిష్యత్తులోని సమస్యలకు సమాధానాలను వేతకాలని, ప్రతి విద్యార్థి నిత్య పరిశోధకుడిగా ముందుకు సాగి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవలని విద్యార్థులకు దిశ నిర్ధేశం చేశారు. గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కుడా మీరందరు ఆయుఆరోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మీరు ఏమి అవ్వాలనుకుంటున్నారో ఈ రోజే నిర్ణయించుకొని దానికి తగినట్లుగా ప్రణాళికలనుసిద్ధంచేసుకోవాలన్నారు. అలాగే తల్లిదండ్రులు మరియు పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని, నవ సమాజ నిర్మాణంలో మీ పాత్ర చెరగని ముద్రగా ఉండాలని, దేశం యొక్క శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో మీరు భాగ స్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా సిద్దపరచిన కేకు కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, పిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మమతా బెనర్జీ వైద్య పరీక్షలు

టీ మీడియా, డిసెంబర్ 30, కోల్‌కతా:
పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిలో శనివారంనాడు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండిగ్ సమయంలో ఆమె ఎడమ మోకాలికి, కుడి భుజానికి గాయాలయ్యాయి. రొటీన్ చెకప్‌లో భాగంగానే తాను ఆసుపత్రికి వచ్చానని, వైద్యులు పూర్తిగా చెక్ చేశారని మమతా బెనర్జీ తెలిపారు. కుడి భుజానికి మైనర్ సర్జరీ జరిగిందా అని మీడియా అడిగినప్పుడు "అదేమంత సీరియస్ కాదు. ఆందోళన పడవద్దు. సిలిగురి వద్ద ఐఏఎఫ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్ సమయంలో సమస్య తలెత్తింది. రెండు కాళ్లు, భుజానికి గాయాలయ్యాయి. ఈరోజు పూర్తిగా వైద్యపరీక్షలు జరిపారు. ఇబ్బందేమీ లేదు. మామూలుగానే నడుస్తున్నాను. రోజూ 20,000 అడుగులు నడక సాగిస్తున్నాను" అని మమత తెలిపారు. ఆసుపత్రిలో మూడు గంటల సేపు వైద్యపరీక్షల అనంతరం మమతా బెనర్జీ తిరిగి బయలుదేరుతూ, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్నేహం కోసం ప్రార్థించు, మానవత్వం, శాంతి సాధించు...అంటూ ఠాగూర్ కవితలోని కొన్ని లైన్స్ వినిపించారు. గత సెప్టెంబర్‌లో 12 రోజుల పాటు స్పెయిన్, దుబాయ్‌లో మమతా బెనర్జీ పర్యటించినప్పుడు ఎడమ మోకాలికి మరోసారి గాయమైంది.

కేంద్రంలో రాబోయేది ఇండియా కూటమి

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు
- చాడ వెంకట్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా కేంద్రం లో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశం ఎల్ ప్రకాష్ అధ్యక్షతన స్థానిక జిల్లా కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, కళవేన శంకర్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరయ్యారు. అనంతరం చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రెండవ సారి వచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వడం లో పూర్తిగా విఫలం అయిందని అదే రకంగా విభజన హామీలకు సంబంధిచి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, భాజిపేట్ రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ జిల్లా కు ఒకటి ఏర్పాటు చేస్తనన్న ప్రభుత్వం హామీలు అమలుగానే మిగిలిపోయాయి అని మళ్ళీ పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్న సమయం లో మతోన్మాదం పేరుతో రామ మందిరం పేరుతో దేశాన్ని హిందుత్వ దేశాంగా తన ఎజండాను ముందుకు తీసుకుపోయే కార్యక్రమానికి పూనుకుంది అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశంలో కాంగ్రెస్ పార్టీ తో పాటు మిగతా పార్టీలు అన్ని ఒక ఐక్య పార్టీ గా ఇండియా కూటమి గా ఏర్పడి కేంద్రంలో బీజేపీ ని మోడీ సర్కారుని ఓడించడమే లక్ష్యంగా పని చేయడానికి కమ్యూనిస్ట్ పార్టీ తో పాటు వామపక్ష పార్టీ లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మొన్న జరిగినటువంటి సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులు అందరూ కలిసి ఏఐటీయూసీ ని అధిక మెజారిటి తో గెలిపించిన కార్మిక వర్గానికి సిపిఐ జె జేలు తెలిపారు. మొన్న ఎన్నికల్లో సిపిఐ మద్దతు తో గెలుపొంది అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీ లను అమలు చేసే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేయాలని చెప్పి దానికి కమ్యూనిస్ట్ పార్టీ పూర్తి సహకారన్ని అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంతో పాటు.. జిల్లా కార్యవర్గ సభ్యులు గోషిక మోహన్, గౌతమ్ గోవర్ధన్,కడారి సునీల్, కోడెం స్వామి,చంద్రగిరి, ఉదయ్,మాటేటి శంకర్, ఆరెపల్లి మానస్ కుమార్, రాజారత్నం, మల్లారెడ్డి, సత్యనారాయణ, పాల్గొన్నారు.

అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

- సచివాలయం ముందు ఆందోళన

టీ మీడియా, డిసెంబర్ 30, చింతూరు :

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని 19వ రోజు సమ్మె కొనసాగుతున్న సందర్భంలో సచివాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ.. గత 19 రోజులుగా అంగన్వాడీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మె కొనసాగిస్తున్నారు. అయినా ప్రభుత్వానికి చిత్తు శుద్ధి లేకుండా అంగన్వాడీ కార్మికుల మీద బెదిరింపులకి ఈ ప్రభుత్వం పాల్పడుతుంది. అలానే అంగన్వాడీ కార్మికులలా ప్రధాన సమస్యలు మినీ వర్కర్లను మెయిన్ వర్కర్ గా మార్చాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు కల్పించాలి.రిటర్మెంట్ వయసును పెంచాలి.కనీస వేతనం అమలు చేయాలి. ఐసిడిఎస్ ని బలోపేతం చేయాలి. 2017 నుండి టిఏ.డిఏ బిల్లులు చెల్లించాలని. గ్యాస్ను ప్రభుత్వమే సర్వర చేయాలని. మినీ వర్కులకు మెయిన్ వర్కర్ గా ప్రమోషన్ ఇవ్వాలి అనే ప్రధాన డిమాండ్లతో ఈ సమ్మెను కొనసాగిస్తున్నారు అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే కచ్చితంగా ఓటు హక్కుతో ఈ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్తారని ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం అంగన్వాడి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం పంచాయితీ సెక్రెటరీ కి అందజేయడం జరిగింది అంగనవాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు సవలం వెంకటరమణ.జయ. వసంత. కనకదుర్గ. రాములమ్మ. నూకరత్నం. దుర్గ. లలిత. చిట్టమ్మ. కామేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

తిరుమల నడకదారిలో మరోసారి చిరుత కలకలం

టీ మీడియా, డిసెంబర్ 30, తిరుమల:



తిరుమల మెట్లమార్గంలో చిరుత సంచారం మరోసారి కలకలం రేపింది. నడకదారిలో ఉన్న శ్రీ నరసింహ స్వామివారి ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో చిరుత, ఎలుగుబంటి కదలికలు రికార్డయ్యాయి. డిసెంబర్ 13, 26 తేదీల్లో ట్రాప్ కెమెరాల్లో చిరుత, ఎలుగు కదలికలను అధికారులు గుర్తించారు. దీంతో టీటీడీ అప్రమత్తమయింది. తిరుమలకు నడకమార్గంలో వెళ్లే భక్తులకు పలు సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, గుంపులుగా వెళ్లాలని సూచించారు. గతంలో అలిపిరి నడక మార్గంలో చిరుతలు సంచరించిన విషయం తెలిసిందే. నెల్లూరు జిల్లాకు కొవ్వూరుకు చెందిన బాలిక లక్షితపై దాడిచేసి చంపేసింది. దీంతో అప్రమత్తమైన టీటీడీ.. అటవీశాఖ అధికారులతో కలిసి బోన్లు ఏర్పాటుచేసింది. ఐదు చిరుత పులులను బంధించిచిది. దీంతో మెట్ల మార్గంలో పులుల బాధ తప్పిందని అనుకుంటుండగా.. మరోసారి చిరుత, ఎలుగును గుర్తించడంతో భక్తులు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు.

గాయత్రి విద్యానికేతన్ లో పేరెంట్స్ కి ఆటలపోటీలు, ఫుడ్ ఫెస్టివల్

టీ మీడియా, డిసెంబర్ 30, పెద్దపల్లి:

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, పెద్దపల్లి పట్టణంలోని "గాయత్రి విద్యానికేతన్" లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఫుడ్ ఫెస్టివల్, ఆటల పోటీలు నిర్వహించి, పేరెంట్స్ కి వారి పిల్లల ఫోటోలతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ లను అందజేశారు. పోటీలలో భాగంగా పేరెంట్స్ తీసుకొచ్చిన మిల్లెట్ ఇడ్లీ, డ్రై ఫ్రూట్ భేల్ పూరి, క్రంచీ బ్యాగ్స్, అప్రికాట్ స్వీట్, రబ్డి మాల్పు, ఆలు పోహా, పన్నీర్ మంచూరియా, మిల్మేకర్ మంచూరియా, శీర్ ఖుర్మా, ఇంకా పలు రకాల రుచికర వంటకాలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం పోషకులకు పలు రకాల ఆటల పోటీలు అనగా వన్ మినట్ గేమ్ షో నిర్వహించగా పేరెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. తరువాత విద్యార్థుల కోసం వారి ఫోటోలతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం లో అందరికీ శుభం జరగాలని, విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, స్రవంతి, నాసియా, సవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి స్వయంగా వెళ్లి దరఖాస్తు

- కౌన్సిలర్ శ్రీ లక్ష్మి వేణుగోపాల్ యాదవ్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందని కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ వేణుగోపాల్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమయ్య నాయుడు,దాసరి సాయికుమార్ యాదవ్, యువ నాయకులు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సంబంధిత అధికారులతో కలిసి వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బద్దుల భవాని,దాసరి పద్మ, కొమ్మశివ,యూత్ బాలరాజు, మైనార్టీ యువ నాయకులు ఆజాం బాబా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ యువజననాయకులు

- వజ్రాల రమేష్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 23 వార్డ్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదానికి గురైన లేడీస్ కార్నర్ యజమాని ఎం.స్వప్నని టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ పరామర్శించారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా కలిగి వుండాలి అని అన్నారు. ధైర్యంగా వుండాలని అండగా ఉంటానని తెలుపుతూ 5000/- ఆర్థిక సహాయం అందజేశారు.

ఇందిరమ్మ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు

టీ మీడియా, డిసెంబర్ 30, మేళ్ళ చెరువు :

మేళ్లచెరువు మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన.కార్యక్రమంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ పేదలకు పట్టాలు ఇవ్వాలని, కరెంటు, డ్రైనేజీ, రోడ్లు సౌకర్యం కల్పించాలని, స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రాన్ని సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు ఇవ్వడం జరిగింది.. ఆయన వెంట సిపిఎం ప్రజాసంఘాల నాయకులు. గుండు సైదులు , కర్నాటి. నరసింహారావు ,రుద్ర గాని శీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టులను పునరుద్ధరణ చేసి రైతులకు నీళ్ళు అందిస్తాం

- కాంగ్రెస్ నాయకుడు సైదేశ్వరావు

టీ మీడియా, చింతల పాలెం/ మేళ్ళ చెరువు :

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం కృష్ణానది ఒడ్డున ఏర్పాటు చేసిన నక్కగూడెం, వెల్లటూరు లిఫ్టు సరిగా పనిచేయకపోవడంతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి మేళ్లచెరువు మండలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు సైదేశ్వరరావు శనివారం లిఫ్టుల ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అతి త్వరలోనే వీటిని పునరుద్ధరించి రైతు పొలాలకు నీళ్లు అందిస్తామని తెలిపారు. వీరితో పాటుగా చొక్క నాయక్, అంజయ్య ఇతర నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం

- లోక్ అదాలత్ లో సత్వర న్యాయం
- జిల్లా జడ్జ్ హేమంత్ కుమార్

టీ మీడియా, డిసెంబర్ 30, పెద్దపల్లి :

రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు సత్వర న్యాయం పొందవచ్చని పెద్దపల్లి జిల్లా జడ్జ్ హేమంత్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జ్ అర్జున్ శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రంగంపల్లి కోర్ట్ ఆవరణ లో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ హేమంత్ కుమార్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ అర్జున్ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసులలో ఇరువర్గాలు న్యాయం జరుగుతుందనీ అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు, ఓపెన్ డ్రింక్ చేసిన వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కేసులను పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పలువురు న్యాయవాదులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాల్గొన్నారు.

పారదర్శకంగా అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 30, పెద్దపల్లి :

జిల్లాలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలను పారదర్శకంగా, అవినీతి రహితంగా అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలం తేలికుంట, వడ్కాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలులో ఎట్టి పరిస్థితిలో అవినీతికి ఆస్కారం ఉండదని, ప్రభుత్వ పథకాలను అర్హులకు దశలవారీగా పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని, నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించామని, అదే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచామని, ప్రజా పాలన కార్యక్రమం క్రింద మిగిలిన గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రజలంతా తమ దరఖాస్తులు నమోదు చేయాలని, జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, దశలవారీగా అర్హులకు లబ్ధి చేకూరుతుందని, ముందు వరుసలో అత్యంత నిరుపేదలకు ఇండ్ల మంజూరు ఉంటుందని, గృహ జ్యోతి పథకం క్రింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించే సమయంలో తప్పనిసరిగా ఇంటి మీటర్ నెంబర్ నమోదు చేయాలని, మహాలక్ష్మి పథకం క్రింద అర్హులైన మహిళలందరికీ నెలకు 2500 రూపాయల సహాయం చేయడం జరుగుతుందని, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని, మహిళలు తమ గ్యాస్ సిలిండర్ కంపెనీ పేరు, గ్యాస్ నెంబర్ నమోదు చేయాలని రైతు భరోసా కార్యక్రమం క్రింద రైతులకు, వ్యవసాయ కూలీలకు అందించనున్న ఆర్థిక సహాయంకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని, రైతులకు ధాన్యం కొనుగోలులో తరుగు రాకుండా చర్యలు తీసుకుంటామని, చేయూత కార్యక్రమం క్రింద పెన్షన్దారులకు 4000 పెన్షన్ మంజూరు చేస్తామని, నూతన పించన్ దారులు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని గ్రామాలలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని, వీటి కోసం దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు స్వీకరించే దిశగా పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఇండ్ల, రోడ్ల నిర్మాణానికి ఇతర అవసరాలకు తరలించే మట్టి ట్రాక్టర్లను పట్టుకోవద్దని, స్థానిక అవసరాలకు కాకుండా విక్రయానికి లారీల ద్వారా ఇతర జిల్లాలకు మట్టి తరలిస్తున్నప్పుడు వాటిపై చర్యలు తీసుకోవాలని, స్థానికంగా పేదవారిని ఇబ్బందికి గురి చేయవద్దని ఎమ్మెల్యే తహసిల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, తహసిల్దార్ బషిరోద్దిన్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఎంపిటిసి రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

80 కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

టీ మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్ :

తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 80 కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే రోజుల్లో ఆర్టీసి బలోపేతానికి కృషి చేస్తామని ప్రకటించారు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. సీసీఎస్ బకాయిలు దశల వారీగా విడుదల చేస్తామని, ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంది కాబట్టి సిబ్బంది సంయమనంతో ఉండండన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పటి వరకు 6 కోట్ల మంది మహిళలు ఉచిత టిక్కెట్లపై ప్రయాణించారు. 400 కోట్లతో 1050 కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని, ఖాకీ దుస్తుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బంది సంస్థను కాపాడుతున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరి స్లీపర్ అండ్ సీటర్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణకు పెద్దపీట వేయాలని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఈ సందర్భంగా మంత్రి పొన్నం తెలిపారు.

ఆరు గ్యారంటీలను అమలుచేసి కాంగ్రెస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

టీ మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం అసాధ్యమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆచరణ సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిని అమలు చేసి కాంగ్రెస్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలని తెలిపారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని వెల్లడించారు. హైదరాబాద్ వెస్ట్ మారేడుపల్లిలోని తన నివాసంలో సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు, పార్టీ నాయకులతో తలసాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని నివృతిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. అభయహస్తం దరఖాస్తులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను పార్లమెంట్ ఎన్నికల వరకు కూడా అమలు చేయకుండా కాలయాపన చేయాలని చూస్తున్నదనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని పేర్కొన్నారు. హామీలను అమలు చేయకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీస్తారని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరిందని, అందువల్ల నియోజకవర్గంలో అర్హులందరితో దరఖాస్తు చేయించాలని కార్యకర్తలకు సూచించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు

- ఎంపిపి పద్మా సైదేశ్వరావు

టి మీడియా, డిసెంబర్ 30, మేళ్ళ చెరువు :

అర్హులైన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలుచేరాలని, మేళ్ళ చెరువు ఎంపిపి పద్మా సైదేశ్వరావు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీల పథకంలో భాగంగా మేళ్ళ చెరువు గ్రామ పంచాయతీ లో ప్రజా పాలన దరఖాస్తులను స్వయంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని, దానిలో భాగంగా గత పది సంవత్సరాలు నుండి రేషన్ కార్డు కూడా ఇవ్వలేని చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బుద్ధి చెప్పి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చిన వంద రోజుల్లో అన్ని గ్యారెంటీలను అమలులో భాగంగా ఈరోజు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన అందరికీ పథకాలు వస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండిఆర్ హైస్కూల్ నందు ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు

టి మీడియా, డిసెంబర్ 30, హుజూర్ నగర్ :

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోగల ఎండిఆర్ హైస్కూల్ నందు శనివారం నూతన సంవత్సర వేడుకలను రెండు రోజులు ముందుగానే నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం కేకులు కట్ చేయించి 2023ను వీడ్కోలు పలుకుతూ.. 2024ను ఘన స్వాగతం పలికారు. ఈ సంవత్సరం నందు విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లితండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం సంవత్సర మొత్తం ఆనందంగా ఉండాలని, ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత పాఠశాల యాజమాన్యం 2024 క్యాలెండర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండిఆర్ పాఠశాల చైర్మన్ మే రెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. గత అనుభవాలను అమరవేస్తూ నూతన అనుభవాలను స్వాగతం పలుకుతూ, సంవత్సరం మొత్తం ఆనందంగా గడపాలని, బాగా చదువుకోవాలని విద్యార్థులను కోరారు. ఇట్టి కార్యక్రమం ను ఉద్దేశించి ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గతమనేది తిరిగి రాదని, వర్తమానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్తు బాగుంటుందని, సభను ఉద్దేశించి విద్యార్థుల గురించి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏవో నర్సిరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, వారి యొక్క తల్లితండ్రులు, అధిక మొత్తంలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



పాఠశాలలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రిన్సిపాల్ రుక్మేందర్

టీ మీడియా, డిసెంబర్ 30,

వనపర్తి బ్యూరో :

గోపాల్ పేట్ మండలం లలితా పబ్లిక్ స్కూల్ లో లలితా పబ్లిక్ స్కూల్ పేరుతో గల 2024 క్యాలెండర్ ను పాఠశాల చిన్నారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్, కరస్పాండెంట్ రాములమ్మ, టీచర్లు శివ, సునిత, రజిత, లక్ష్మి అత్యధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌కు ఈడీ నోటీసులు

టీ మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్:

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో అక్రమాల వ్యవహారంలో బెల్లంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే, హెచ్‌సీఏ మాజీ చీఫ్ వినోద్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి మొదటి వారంలో విచారణకు హాజరుకావాలని అందులో స్పష్టం చేసింది. హెచ్‌సీఏలో రూ.20 కోట్ల నిధుల గోల్‌మాల్ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తుచేస్తున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్‌ను శుక్రవారం (ఈ నెల 29

రవాణాశాఖలో ముగ్గురు జేటీసీల బదిలీ

టీ మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్:

రవాణా శాఖలో ఆన్ డ్యూటీలను ప్రభుత్వం రద్దుచేసింది. ఎంవీలు, ఏఎంవీలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ ఓడిలను రద్దుచేస్తూ ఆదేశాలు జారీచేసింది. అదేవిధంగా ముగ్గురు జేటీసీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. హైదరాబాద్ జేటీసీగా ఉన్న పాండురంగ నాయక్‌ను జేటీసీ అడ్మిన్‌గా ట్రాన్స్‌ఫర్ చేసింది. హైదరాబాద్ జేటీసీ అడ్మిన్‌గా ఉన్న మమతా ప్రసాద్ ఐటీ అండ్ వీఐజీగా, ఇప్పవరకు ఆ స్థానంలో కొనసాగిన రమేశ్ హైదరాబాద్ జేటీసీగా బదిలీ అయ్యారు.

అగ్ని ప్రమాద బాధితురాలిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

23వార్డ్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదానికి గురైన లేడీస్ కార్నర్ యజమాని ఎం.స్వప్నని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండి ఖచ్చితంగా ఎల్ఐసి కలిగి వుండాలి అని అన్నారు. ధైర్యంగా వుండాలని అండగా ఉంటానని తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం చిరు వ్యాపారులకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమములో చైర్మెన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్, పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్,స్థానిక కౌన్సిలర్. భువనేశ్వరి,మీడియా కన్వీనర్ సందిమల్ల.అశోక్,చెన్న రాములు, ఉంగ్లము. తిరుమల్,యుగంధర్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, సందిమల్ల. రమేష్,గౌస్ సూర్యవంశము. గిరి,చిట్యాల.రాము, జొహెబ్,మంద.రాము, వాజ్రాలా.రమేష్ పాల్గొన్నారు.

షర్మిలతోనే నా రాజకీయ ప్రయాణం

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, మంగళగిరి :

ఎమ్మెల్యే పదవితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆలియాస్ ఆర్కే తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. వైఎస్ షర్మిలతోనే తన రాజకీయ ప్రయాణం ఉంటుందని వెల్లడించారు. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటనే ఉంటానని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీకి సిద్ధాంతాలు ఉండాలని అన్నారు. రూ.1200 కోట్లతో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి.. రూ.120 కోట్లు మాత్రమే కేటాయించారని ఆళ్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధికి తన సొంత డబ్బు ఖర్చు చేశానని తెలిపారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపించానని తెలిపారు. లోకేశ్‌ను ఓడించినప్పటికీ తనకు సహకారం అందకపోతే ఏం చేయాలని ప్రశ్నించారు. తన రాజీనామాను ఆమోదించకపోవడం వాళ్ల ఇష్టం అని అన్నారు. తాను ఏ పార్టీలో చేరినా అదే రోజు తన నిర్ణయం చెబుతానని అన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీలోనే ఉంటానని గతంలో చెప్పిన నేను.. ఇప్పుడు పార్టీని వీడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఏపీ సీఎం జగనే సమాధానం చెప్పాలని అన్నారు. తమ పార్టీల్లోకి రావాలని చాలామంది ఆహ్వానించారని కానీ వెళ్లలేదని చెప్పారు. వైఎస్ కుటుంబంతోనే ఉన్నానని.. ఎప్పటికీ వాళ్లతోనే ఉంటానని వారి చెప్పానని తెలిపారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. అంజన బాబు

టీ మీడియా, డిసెంబర్ 30, మధిర :

స్థానిక శ్రీనిధి స్కూలు లో మధిర డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో మధిర డిజన్ ప్రైవేట్ స్కూల్స్ క్రొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, ప్రెసిడెంట్గా బి. అంజన బాబును(శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్) కార్యదర్శిగా బి. సూర్యనారాయణ(శ్రీ భాస్కర స్కూల్, మీనవోలు)ట్రెజరర్ గా కాంతాల. శ్రీనివాసరావు (శ్రీ సాయి గీత స్కూల్, మర్లపాడు) ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమ పర్యవేక్షణకు ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ అధ్యక్షుడు కాంతారావు గారు, కార్యదర్శి వెంకటేశ్వరావు గారు(సత్తుపల్లి) మరియు డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ హాజరయ్యారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు రంగం సిద్ధం

- ఓటుహక్కు నమోదుకు అవకాశం

టి మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్:

తెలంగాణలో వచ్చేఏడాది లోక్ సభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ ఎన్నికలు జరుగుతాయని సమాచారం. ఇందుకోసం పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. తెలంగాణలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల కోసం అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో మరో ఎన్నిక రాబోతుంది. వరంగల్ %--% ఖమ్మం %--% నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఇందుకోసం కసరత్తు మొదలు పెట్టితెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. అయితే, పల్లా ఖమ్మం- వరంగల్ %--% నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో తన ఎమ్మెల్సీ పదవికి ఇటీవల రాజీనామా చేశారు. ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి 2024 జూన్ 8లోపు ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. దీంతో ఎన్నికల సంఘం ఈ ఎన్నిక నిర్వహనకు ప్రక్రియను మొదలు పెట్టింఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను రూపొందిచే ప్రక్రియకు శ్రీకారం చుడుతూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఏడాది నవంబర్ 1వ తేదీని కటాఫ్ తేదీగా నిర్ణయిస్తూ కొత్త ఓటర్ల జాబితాను రూపొందించేందుకు షెడ్యూల్ ను ప్రకటించిందిఈ మేరకు ఇవాళ ఓట్ల జాబితాకు నోటీసు జారీ చేయనున్నారు. ఫిబ్రవరి 18వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఈ ఏడాది నవంబర్ 1వ తేదీకంటే ముందు పట్టభద్రులుగాఉన్నవారు ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తయిన తరువాత ఫిబ్రవరి 21న ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధంచేసి ఫిబ్రవరి 24వ తేదీన ప్రచురిస్తారు. 24 నుంచి మార్చి 14వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్చి 29న వాటిని పరిష్కరించి, ఏప్రిల్ 4వ తేదీన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించనుంది.

విద్యారంగంలో చరిత్రను వక్రీకరించొద్దు

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని సూర్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో స్వాతంత్రం,ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు గల జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లేష్ ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలను గమ్యాలుగా చేర్చి అధ్యయనం-పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో 1970 డిసెంబర్ 30,31 తేదీలలో కేరళ రాష్ట్రంలోని ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ అనేకమంది విద్యార్థి నాయకుల్ని ఎస్ఎఫ్ఐ కోల్పోయింది.దేశానికి స్వాతంత్రం వచ్చిన నేటికి ప్రభుత్వం,పాలకులు మారుతున్న విద్యార్థి యొక్క భవిష్యత్తు మారలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో చరిత్రను వక్రీకరిస్తూ తీసుకొచ్చిన సిఫార్సులు వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం (ఎన్ఇపి)తో విద్యారంగంలో కొత్త మార్పు తీసుకొస్తామంటూ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని బిజెపి అమలు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.చరిత్ర పాఠ్యాంశాల్లో క్లాసికల్ విభాగం కింద రామాయణం, మహాభారతం, ఆయుర్వేద వంటి తిరోగమన భావాలను చిన్నపిల్లల మెదడులో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మనువాదాన్ని జోప్పించడం రాజ్యాగాంనికి విరుద్ధమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో రామాయణం, మహాభారతం వంటివి చేర్చాలని ఎన్‌సిఇఆర్‌టి సిఫార్సు చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని కోరారు.

తక్షణమే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు దేశ స్వతంత్ర పోరాట సమరయోధులు భగత్ సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, భరత్,అవినాష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు

- జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలో పెట్రోలింగ్, డ్రంక్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహిచండం జరుగుతుందని ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు తమ ఇండ్ల వద్దే ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. డిసెంబర్ 31నాడు రాత్రి తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్టనివారణ దృష్ట్యా పోలీసు వారు చేయు సూచనలు చేశారు. మైనర్, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదు పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదు. మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తుల గురించి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుంది.అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదు అది మీ ప్రాణాలకే ప్రమాదం. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం మరియు వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయరాదు.

రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదు. డీజే లు నిషేధించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధించబడింది బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు,సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుతూ, ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ తెలిపారు.

ఆరు గ్యారెంటీల విషయంలో చాలా సందేహాలు ఉన్నాయి

- ఎమ్మెల్సీ కవిత

టీ మీడియా, డిసెంబర్ 30, హనుమకొండ :

బీఆర్ఎస్ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ మనోస్థైర్యాన్ని కోల్పోవద్దని ఎమ్మెల్సీ కవిత సూచించారు. రాజకీయాల్లో ఎగుడుదిగుడులు ఉంటాయని.. ఇలాంటి పరిస్థితులు వస్తుంటాయని అన్నారు. కానీ సంయమనం పాటించి, ఓపికతో ఉండి.. మన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. ప్రజల మనసును గెలుచుకోవడం ద్వారా మళ్లీ మంచి స్థానంలో సుస్థిరంగా వెనక్కిరావడం జరుగుతుందని అన్నారు. ధైర్యం కోల్పోకుండా బలంగా ఉండాలని సూచించారు. హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత శనివారం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం పింఛన్లు వస్తున్న 44 లక్షల మందికి రూ.4వేలకు పెంచి.. ఆ తర్వాత కొత్త దరఖాస్తులు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తుల విషయంలో ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని ఆమె అన్నారు. అన్ని వివరాలు అడుగుతున్నారు కానీ బ్యాంక్ అకౌంట్ వివరాలు అడగట్లేదని అయోమయంలో ఉన్నారని అన్నారు. బ్యాంక్ అకౌంట్ మళ్లీ అడుగుతారా? లేదా కాలయాపన చేసే ప్రయత్నం జరుగుతుందా అనే చర్చ ప్రజల్లో ఉందన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగించే వారికి ఫ్రీ కరెంట్ ఇస్తామని చెప్పారు కాబట్టి.. వచ్చే జనవరిలో కరెంటు బిల్లులు కట్టాలా? వద్దా? అనే చర్చ ప్రజల్లో జరుగుతుందని గుర్తు చేశారు. ఇదే కాకుండా జనాల్లో ఇంకా చాలా అనుమానా ఉన్నాయని అన్నారు. చాలా ఇండ్లలో మగవాళ్ల పేరు మీదనే గ్యాస్ సిలిండర్లు ఉన్నాయని.. అలాంటి వాళ్లకు 500 గ్యాస్ సిలిండర్ వర్తిస్తుందా? లేదా? అని చాలామంది ప్రశ్నిస్తున్నారని అన్నారు. నిరుద్యోగ భృతిపై ఫామ్‌లో అడగలేదని కూడా సందేహంలో ఉన్నారని అన్నారు.

అధైర్య పడవద్దు.. ఆదుకుంటాం

- పిల్లల చదువుల ఖర్చు చూసుకుంటా
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని షార్ట్ సర్క్యూట్ తో జీవనోపాధిగా ఉన్న లేడీస్ కార్నర్ పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయిన కుటుంబానికి తాను అండగా నిలబడతానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. మూడేళ్ల క్రితం భర్త మరణించడంతో కొల్లాపూర్ పట్టణం నుంచి వనపర్తి పట్టణానికి వచ్చి వల్లబ్ నగర్ పాత ఎల్ఐసి బిల్డింగ్ సమీపంలో లేడీస్ కార్నర్ను ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న కుటుంబం ఒక్కసారిగా సర్వం కోల్పోయింది.శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో లేడీస్ కార్నర్ కాలి బూడిదై పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న స్వప్న కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అండగా నిలబడ్డారు.శనివారం ఆయన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. సంఘటన స్థలం నుంచి అధికారులతో మాట్లాడి ప్రభుత్వం పరంగా అన్ని సహాయ సహకారాలను ఆ కుటుంబానికి అందించాలని ఆయన ఆదేశించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జీవనో పది కోల్పోయామని అధైర్య పడొ ద్దని కుటుంబానికి కావలసిన సహకారాన్ని అందిస్తూ పిల్లల చదువులకు కావలసిన ఖర్చులన్నీ తాను చూసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.తక్షణ సహాయంగా ఆయన ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సకాలంలో బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

కేంద్ర ఆహార సంస్థ రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు మీల్లింగ్ చేసి ఇవ్వాల్సిన బియ్యాన్ని వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జి!ల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ. పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ కుమార్ రెడ్డి హైదరాబాద్ భాగ్యనగరం నుండి జిల్లా కలెక్టర్లు. అదుపు కలెక్టర్లు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సి.ఎం.ఆర్. ధాన్యం సేకరణ పై నిర్వహించిన సమీక్షలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మీల్లింగ్ చేయకుండా ఎస్సిఐ కి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వక పోవడానికి కారణాలను సమీక్షించారు. డిసెంబర్ 31 వరకు రాష్ట్రం నుండి దాదాపు 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎఫ్ సి ఐ ఇవ్వాల్సి ఉందని తద్వారా ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు ఆగిపోయాయని తెలిపారు. మిల్లర్లు వారి సామర్థ్యం మేరకు మిల్లు ఆడించి యుద్ధ ప్రాతిపదికన ఎఫ్ సి ఐ పౌర సరఫరాల శాఖ కు బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆర్ఎస్ సరఫరాల శాఖ అధికారులను ఆదేశిస్తూ రైస్ మిల్లులకు ఇన్పుట్ వరకు ఇప్పటివరకు ఇచ్చిన వడ్లు. అందుకు రావలసిన బియ్యం ఇప్పటివరకు ఇచ్చిన ధాన్యం వివరాలు ఇవ్వాలని ఆదేశించారు.సకాలంలో బియ్యం ఇయ్యని రైస్ గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 26 యాక్ కంటే ఎక్కువ బియ్యం పెండింగ్ ఉన్న రైస్ మిల్లులకు గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లర్లు ఏవైనా ఉపేక్షించేది లేదని కరాఖండిగా చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, వనపర్తి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, వనపర్తి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొండల్ రావు, వనపర్తి మీడియా పౌర సమాచార అధికారి పి సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన వికసిత భారత్ సంకల్పయాత్ర

టీ మీడియా, డిసెంబర్ 30, చింతూరు :

చింతూరు మండలంలో విజయవంతంగా వికసిక్ భారత్ సంకల్పయాత్ర శనివారం. తుమ్మల గ్రామపంచాయతీ, లచ్చిగూడెం లో వికసిత్ భారత సంకల్పయాత్ర ముగిసింది. చింతూరు మండల బిజెపి కన్వీనర్ డి వి ఎస్ ఎస్ ఎన్ రమణారెడ్డి ఆధ్వర్యంలో లచ్చిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిట్టి బాబు మాట్లాడుతూ ఒక వికసిక్ భారత సంకల్పయాత్ర సుమారుగా తొమ్మిది రోజులు పాటు రోజుకు రెండు గ్రామపంచాయతీలు చొప్పున మన నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టినటువంటి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ప్రతి ఒక్క గ్రామ పంచాయతీల్లో సంక్షేమ పథకాలు వివరిస్తూ యాత్ర కొనసాగడం జరిగిందన్నారు. చింతూరు మండలానికి పిఎం కిసాన్ నిధి నుండి 2800మంది రైతులు లబ్ధిదారులు ఉండగా ఒక సంవత్సరానికి 6వేల రూపాయలు చొప్పున ఇప్పటివరకు మూడు దపాలాలుగా సుమారుగా 50 కోట్ల నాలుగు లక్షల రూపాయలను చింతూరు మండలానికి నరేంద్ర మోడీ ఇవ్వడం జరిగిందన్నారు. ఉజ్వల గ్యాస్ పంపిణీ పథకం ద్వారా చింతూరు మండలంలో ఉన్నటువంటి లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుందన్నారు. ప్రతి గిరిజన లబ్ధిదారుడికి తన సొంత ఇల్లు కట్టుకోవడానికి 2,30, వేల రూపాయలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ పంబి భూపేష్. జిల్లా శాఖ కిసాన్ మోర్చ నాయకులు శోడి రమేష్. నోముల సత్య నారాయణ పాల్గొన్నారు. కూనవరం నాయకులు కూనవరం టౌన్ ప్రెసిడెంట్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రవేశపెట్టినందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

శనివారం పెద్ద కొత్తపల్లి మండలం కల్వకొల్ గ్రామంలో ఎస్వీఎస్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంత్రి జూపల్లి ప్రాంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు. ప్రజలు తన అలవాట్లను మార్చోకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు. మెగా హెల్త్ క్యాంప్ నిర్వాహకులను మంత్రి గారు ఈ సందర్భంగా అభినందించారు. అదే విధంగా కల్వకొల్ దేవుని తిర్మలాపూర్ గ్రామలలో ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. లబ్ధిదారులకు అందరికీ ఆరు గ్యారెంటీ లను అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. పగిడాల శ్రీనివాస్, పెద్ద కొత్తపల్లి మండల ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ , జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య , కల్వకొల్ గ్రామ సర్పంచ్ ఉజ్వల, దేవుని తిర్మలాపూర్ సర్పంచ్ సత్య%శీ%, అర్డివో నాగరాజు, మండల,గ్రామ అధికారులు పాల్గొన్నారు.

రామాలయం పవిత్రతను కాపాడండి

- ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు నిలిపి వేయండి
- అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్)నెట్వర్క్, హెల్ప్ లైన్

టి మీడియా, డిసెంబర్ 30, ఖమ్మం :

నగరంలోని ప్రభాత ట్యాకిస్ వద్ద రామాలయం పునర్ధరణ పనులు జరుగుతున్న నేపద్యంలో విగ్రహాలు ప్రవచన కేంద్రం గదుల్లో ఉంచి నిత్య పూజ కార్యక్రమాలు నడుస్తున్నాయి. భక్తులు కూడా అధిక సంఖ్యలో వస్తున్నారు. ప్రవచన కేంద్రం అనుబంధ ఫంక్షన్ హాలు ని అద్దెలకు ఇవ్వడం ద్వారా రామాలయ పవిత్రతకు భంగం కలిగించడం సరికాదని అఖిలభారత బ్రాహ్మణ (సర్వీస్)నెట్వర్క్ హెల్ప్ లైన్ కన్వీనర్ ఎస్ మురళి కృష్ణ అన్నారు. ఫంక్షన్ హాలు ను కార్యక్రమలకు అద్దెకి ఇవ్వడం తో శనివారం డెకరేషన్ వాహనాలు లోనికి బైటకి, దేవుడి విగ్రహాలు ఉన్న గది ముందు నుండి తిరగడం, అక్కడ సిబ్బంది పాద రక్షలు వేసుకొని తిరగడం అభ్యంతరం అన్నారు. విగ్రహాలు ఉన్న గది వరకు పాదరక్షలు అనుమతి వెంటనే నిలుపు చెయ్యాలి,నిర్మాణం పూర్తి అయ్యే వరకు ఫంక్షన్ హాలు మూసి వేయాలి అని మురళి కృష్ణ కోరారు.

రైతు బాగుంటే దేశం బాగుంటుంది

టీ మీడియా, డిసెంబర్ 30, మహానంది:

రైతు బాగుంటే దేశం బాగుంటుందని, వ్యవసాయం బాగుంటే రైతు బాగుంటాడు అని తిమ్మాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు అన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు శనివారం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వరి నాట్లు పై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసుకొన్నారు. వరి నాట్లు వేసే విధానాన్ని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు పలు సూచనలు చేశారు. గ్రామంలోని వ్యవసాయ పరిస్థితులు జలవనరులు, నేల రకాలు, పంట

టీ-మీడియా
పెళ్లిపందిరి
వివరాలకు : 738299 0365, 8500718365

జమాలాపురంలో బట్టీ పూజలు

పూర్ణ కుంభం తో స్వాగతం

టి మీడియా, డిసెంబర్ 30, ఎర్రుపాలెం :
జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి ఘనంగా స్వాగతం పలికిన ఆలయచైర్మన్ఉప్పలశ్రీరామచంద్రమూర్తి, ఆలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి రాజగోపురం నుంచి ఆలయంలోకి వెళ్లిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రధాన ద్వారం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ఉప్పల మురళీమోహన్ శర్మ, రాజీవ్ శర్మ,శ్రీ వెంకటేశ్వర స్వామి గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పద్మావతి అలివేలు మంగమ్మలను దర్శనం చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలయంలోని మహా మండపంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులు రామదాసు విజయకృష్ణ, వెంపటి అభిలాష్ శర్మ,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు, లడ్డు, ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం అధికారులు.

క్రీడలతో ప్రపంచ గుర్తింపును పొందవచ్చు

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టి మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :
యువత సన్మార్గంలో నడుస్తూ క్రమశిక్షణగా ఉండాలని అప్పుడే దేశం అత్యున్నత ప్రగతిని సాధించేందుకు వీలవుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.శనివారం వనపర్తి ఫ్రెండ్స్ యుత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.ఈనెల 22 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన ఈ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 52 జట్లు పోటీల్లో పాల్గొన్నాయని నిర్వాహకులు ప్రకాష్, రెడ్డి, రఫీక్,మూర్తి, తిరుపతిలు పేర్కొన్నారు. మొదటి విజేత రెహమాన్ 11 కు ప్రైజ్ మనీ 30000 రెండో విజేత నక్షత్ర 11కు ప్రైజ్ మనీ 20000 మూడో విజేత దత్తాయపల్లి జట్టుకు నగదు బహుమతి 10000 ల తో పాటు షీల్డ్ లను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

టి మీడియా కథనంకు కలెక్టర్ స్పందన

కార్పొరేటర్ అక్రమ క్రమబద్ధీకరణ రద్దు

టి మీడియా, డిసెంబర్ 30,ఖమ్మం:
బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు భార్య కార్పొరేటర్ శ్రీవిద్య 59 జీవో క్రింద చేయించు కొన్న అక్రమ క్రమ బద్ధికరణ బాగోతంపై టి మీడియా లో ప్రచురించిన కథనం కు కలక్టర్ వి పి గౌతమ్ స్పదించారు.నగరం లోని బ్రెపాస్ రోడ్డు రామాలయం వద్ద షెడ్ స్ట్రక్చర్‌లో రెండు గదులు, హాల్ నిర్మాణం తమకు సంబంధం లేని ఆస్థిని వేరోక ఆస్థికి సంబంధించిన ఆధారాలతో విచారణ అధికారిని తప్పుదోవ పట్టించి ప్రభుత్వ ఉత్తర్వునెం.59 క్రింద అక్రమంగా 415 గజాల విలువైన ప్రభుత్వ భూమని ప్రభుత్వ ధర 32 లక్షలు చెల్లించి సుమారు 9 కోట్లు విలువ భూమి రిజిస్ట్రేన్ ద్వచేయించుకున్న క్రమ బద్ధికరణ రద్దు చేశా మన్నారు కలక్టర్ విపి గౌతమ్.

నూతన సంవత్సర

వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

డ్రగ్స్,గంజాయి సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

హుజూర్ నగర్ ఎస్.ఐ హరికృష్ణ

టి మీడియా, డిసెంబర్ 30, హుజూర్ నగర్ :
నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని హుజూర్ నగర్ ఎస్.ఐ హరికృష్ణ ప్రజలను కోరారు.నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఎస్.ఐ విజ్ఞప్తి చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం, రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం, రోడ్డపై మద్యం సేవిస్తూ తిరగడం, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్), గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్.ఐ వెల్లడించారు. మండల ప్రజలకు ఎస్.ఐ హరికృష్ణ ముందస్తుగా నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ ప్రైవేట్ కాలేజీల

రాష్ట్ర అధ్యక్షులుగా కాటపాగా హుస్సేన్

టి మీడియా, డిసెంబరు 30, వనపర్తి బ్యూరో :
ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేసినటువంటి ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలు ఎదుర్కొన్నటువంటి సమస్యల మీద పలు సంఘాలకు సంబంధించిన నాయకులందరూ సమావేశమై ప్రైవేట్ స్కూళ్ల దోపిడిని అరికట్టేందుకు వనపర్తి జిల్లా వనపర్తి పట్టణానికి చెందిన కాటపాగా హుస్సేన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించడం జరిగింది. అన్ని ప్రజాసంఘాలు అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావున పేద బిడ్డలు ప్రైవేట్ స్కూల్లో చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా ఫీజుల దోపిడీ వల్ల కొంతమంది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావున ప్రైవేట్ స్కూళ్లతోపాటు ప్రైవేట్ కాలేజీలు కూడా గవర్నమెంట్ పెట్టిన ఫీజులకు లోబడి వసూలు చేసుకుని వారికి న్యాయమైన విద్యను అందించాలని అదేవిధంగా విద్యాహక్కు చట్టం కింద 25% పెద్ద బిడ్డలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. కావున భవిష్యత్ కార్యక్రమం ముందుంటుంది

SRI GURU DATTA

BIO-DATA

Name	:	Tatapudi Amrutha
Qualification	:	MCA (Master of Computer Applications)
Date of Birth	:	26.04.1998
Time	:	8:25 AM
Place of Birth	:	TANUKU
Star	:	Aswani-3 Padam
Rasi	:	Mesha
Gotram	:	Vasishta
Sakha	:	Aarama Dravida
Height	:	5'.4"
Colour	:	White
Father	:	Tatapudi Venkata Nuka Raju Working as Admin- Manager, Vijaya Nursing Home, TANUKU – 534 211, WGDT. A.P.
Mother	:	T. Rama Lakshmi, Housewife.
Brother	:	T. Datta Ramesh, B.Tech., 3rd year EEE One Younger Brother only
Grand Father's Name	:	T.Subrahmanyam Retired as Health officer in state Govt of A.P
Grand Mother's Name	:	T.A. Manga Tayaru, Housewife.
Native Place	:	Kakaraparru Village, Peravali Mandal, WGDT, A.P
Residence	:	T.V.Nuka Raju Door No: 33-4/5, Rayasam Residency, 2nd Floor, Rayasam Vari Street, TANUKU, W.G.Dist., AP – 534 211.
Contact Numbers	:	Cell: 9866103873, 8463934797 (WhatsApp)
Requirements	:	Any Well Educated Brahmin working at Abroad or Bangalore(Indi Pure Vegetarian, No Smoking and Alcohol Habits

BRIDE
Shaka.Niyogi 6000
Name: - Lakshmi
Surname :-Bandaru
Gothram :-Parasara
D.O.B. :- 01/08/ 1994
T.O.B. :- 3:15 pm
P.O.B. :- Khammam
Star :- kruthika 3 padam
Rashi :- vrushabam
Hight. :- 5 .5
Colour:- fair
Qualification:- M.Tech
Job.Software Infosys Hyderabad
Salary.7.8 L PA
Native.Place.Khammam
Father.Name B.V.kishan Rao
Occupation:Govt.Teacher
Mother :- Satyavathi (Home mekar)
Siblings. One Elder Brother
Requirements.Soft ware Engineer working in india
Contact :- 6305729352
Whatsapp:9440373920.
[20:49, 12/30/2023] +91 85005 15365: Name :-Desaraju Sai Lakshmi Suvana Jyothi
DOB: 17-04-2000
Place of birth :- Amalapuram
Time :- 1:12 PM
Sakha :- 6000 Niyogi
Star: hastha,Kanya raasi 2nd paadam
Gothram :- Athreyasa
Height%: 5µ5
Colour: white
Father name : Desaraju Pattabhi Rama Rao (late)
Mother name :- Desaraju kameswari
Occupation :- Working in Cognizant Technology Solutions
Educational qualification :- B.S.C statistics
Contact number: 9963382469 8688968620

(Divorcee)
Name: Kaza Sai Venkata Shermila Devi
Date of birth: 20-08-1995
Time of birth: 08-54 am
Place of Birth: Eluru
Sect (XæK): Vaidiki
Sub-sect: (–|ŸXæK): Velnadu
Gotram: Koundinyasa
Star: Mrugasira
Padam: 1
Complex: V.Fair
Height : 5.4
Qualifications: B.Com (Comp),Dip in practical accountancy & TaxationJob: Export Documentation Executive (Logistics), Kenshine Shipping Pvt. Ltd.Salary : 2.15 LPA.Father's Name: Kaza Bhaskara Siva KumarMother name: K.S.S.Eswari

Basic Details of Bride.
Name: Y.Lakshmi Nireeha
Date of Birth: 29-12-1996.
Time of Birth: 12:05 Noon.
Place of Birth: Khammam.
Height: 5 ft 3 in/160 cm
Weight: 54 Kg
Complexion: Fair and Beautiful.
Mother Tongue: Telugu
Languages Known
English, Hindi, Telugu
Education Details:
B.Tech ,Post Graduate Diploma in Embedded Systems from Lambton college, Toronto.
Employed in Private Sector as Software Professional
Working as DevOps Engineer in Toronto,Canada.
Resident Status: Work permit
State: Ontario.
Caste/Division: Brahmin,Vaidiki-Velanadu
Star: Makha
Raasi: Simha (Leo)
Gothram: Bharadwaja
Hobbies: versatile singer of all types of Hindi/English POP,RnB /Telugu melodies..
Requirements: Good looking ,fair complexion, height 5ft 8in and above
Contact Number: +91-9490833811(Yadavalli Kavitha)

Bride Grooms..
Name : Santosh Kumar
Surname: Chennuri
DOB :21-08-1991
Gotharam: Bharadwajasa 6000 niyogulu
Star : Purvashada 4th padam
Qualification: B. SC (Computers & chemi)
Job : Computer faculty in school (Present), has experience as a computer engg. in Appollo Hospitals.
Contact : 8008214867, 9908861212

BRIDEGROOM :
Name: Nagaraju
Date of Birth: 21/10/1994
Star (Nakshatram) and Padam: Bharani 2 padam, masha rasi
Gothram: kondinyasa
Sect:6000niyogi
Educational qualificatio:B.Tech(mechanical)&MBA
Employer/Salary: Dynavac India pvt ltd/6.75L/A
Contact No.:8125719706, 7093872806

SAKA:. 6000
NAME:. Sai Ramana Santhosh
GOTHRAM:. Koudinasya
STAR:. Bharani
DOB:. 22-11- 1988
EDU:. B- Tech
JOB:. SBI card Regional manager, Begumpet
CONTACT:. 8317652463

SURNAME : NIDADAVOLU
NAME : VENKATA SRI SATYA SAIKRISHNA (SAI)
EDUCATION: GRADUCATION
OCCUPATION : BUSINESS (ELECTRICAL DEPT CONTRACTOR)GOTRAM : KOUNDINYASA
DOB : 23.11.1991
Contact No : 9948280290

SURNAME : NIDADAVOLU
NAME : NAGADURGA SRINIVASU
EDUCATION: B.TECH
OCCUPATION : BUSINESS
INCOME P.A : 10,00,000/-
PLACE OF BIRTH : JANGAREDDYGUDEM
GOTRAM : KOUNDINYASA
DOB : 10.06.1988
NAKSHATRAM : ASWINI-1
Contact No : 9948280290.

BRIDE GROOM Name : Thrinayan
GothRam : Koundinyasa
Sakha: Vaidhika velanadu
Dath of Birth: 21-03-1995
Birth of star: Visaka 4th padam
Education : MBA &B. Tech
Job: Associate Product Manager
Contact : 7013771861, 9989745568.

BRIDE GROOM
Name : Sai Sourab
GothRam : Bharadwajasa
Sakha: 6000 Niyogi
Dath of Birth: 16-12-1994
Birth of star : Kruthika 4th padam
Education : B. Tech
Job: 9848528547, 6300695967.
Contact :

BRIDE GROOM
Name : Phanindra
GothRam : Srivastasa
Sakha: Madhwa
Dath of Birth: 11-08-1994
Birth of star: Hastha 1st padam
Education : B. Tech
Job: Senior Soft Ware Developer
Contact : 9849114603,9951361819.

BRIDE GROOM
Name : Raviteja
GothRam : Harithasa
Sakha: Vaidhika velanadu
Dath of Birth: 30-12-1992
Birth of star: poorvabhadra 1st padam
Education : M pharmacy
Job: pharma Company
Contact : 9849582241

Gender: female
Mobile Nos: 9573710342/8121431054
Sub-Sect: 6000 Niyogulu
GOTHRAM: Khanvasa
Name with Surname: Venkata Naga Sai Sindhuja, Munipalle
Date of Birth and Age: 27-11-1996
Height%: 5.1
Birth Star Details: Mrugasira 4
Time of Birth: 08-08 AM
Place of Birth: Guntur/ Andhra Pradesh
Occupation Details: Representative operations @ Concentrix
Salary / Income:3 Lakhs/ PA
Organization & Designation:
Other details, if any:
Educational Details: B.Com, PGDBM from Central University of Hyderabad
Father%µ%s Details: Satya Narayana
Native Place: Guntur
Mother%µ%s Details: Jaya Sankari, (Late) Home Maker
Maiden Name: Rayabaram
Details of Brothers & Sisters: one younger brother, B.Tech Employee in Wipro, Hyderabad
Additional Details:
Address: Kukatpally , Hyd……
[20:50, 12/30/2023] +91 85005 15365: Gothram: Bharadwjasa,
Sect & Sub Sect: Aruvela Niyogi,
Name Sri Keerthi Rayapati,
Dob: 23-05-1988,
Pob: Eluru WG Dist, AP ,
Tob: 09-02 PM,
Birth Star? & Paadam:, Makha 3 Padam,
Education: B.Tech (ECE) ,
Job details: Manager, MNC, Hyderabad.
Salary: Rs.35 Lks Pa,
Complexion: Very Fair,
Height%: 5µ 5µµ,
Father%µ%s Name: R.V. Chandramouleswara Rao,
Occupation: Retd. from SBI, Vijayawada,
Mother%µ%s Name: R.Kameswari ,
Occupation: Lecturer in Govt. College, Vijayawada ,
Native place: Eluru, AP,
Contact ??Phone No??: 8179893999.
No of Siblings: One Sister Married,
Email: chandramouleswararao@gmail.com,
Requirements: Age between 33 to 36 Years, Height%: 5µ8 %or above, Preferably working in Hyderabad or Bengaluru with a good package.
Information given by Father
[20:50, 12/30/2023] +91 85005 15365: Marital Status: Never married
Gender: female
Sub-Sect:6000 Niyogi
GOTHRAM: koundinyasa
Surname: VUTUKURI
Name:Sai Prathyusha
D.O.B 22/09/1997
Height: 5.4
Birth Star Details: Rohini 4 th padam
Time of Birth: Evening 6:57pm
Place of Birth:Satupally
Educational Details: BTECH ,ECE, khammam,SBIT
Father%µ%s Details: Ravi Kumar lecture (Sri Chaitanya college khammam)
Native Place:khammam
Mother%µ%s Details: Vani
Maiden Name:Gollamudi
Brothers & Sisters : No siblings
Additional Details:
Age gap: 2 to 3 years
Posted by: father
Number :9440337518, 9963831518

BRIDE GROOM Name : Bharani Kumar
GothRam : Parasara
Sakha: Vaidhika velanadu
Dath of Birth: 29-09-1989
Birth of star: Hastha
Education : B. Tech
Job : SRAVANI INFOTECH
Contact : 8125745899,9160641105

రాజీనామా వార్తలపై

క్లారిటీ ఇచ్చిన గవర్నర్ తమిళిసై

టీ మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్:
తన పదవికి రాజీనామా చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై స్పందించారు. గవర్నర్‌గా తాను సంతోషంగానే ఉన్నానని, రాజీనామా చేస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు అని స్పష్టం చేశారు. నిరాధారమైన వార్తలను ప్రచారం చేయవద్దని కోరారు. ఏదైనా నిర్ణయం ఉంటే తానే తెలియజేస్తానని అన్నారు. తూత్తుకుడి నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వచ్చిన వార్తలు కేవలం ప్రచారం మాత్రమేనని గవర్నర్ తమిళిసై అన్నారు. ప్రధాని మోదీ, రాముడి దయతో గవర్నర్‌గా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. తాను ఢిల్లీ వెళ్లలేదని.. ఎవరినీ రిక్వెస్ట్ చేయలేదని తెలిపారు. తూత్తుకుడి వరదల వల్ల ప్రభావితం అయ్యినందున అక్కడి వెళ్లి చూసివచ్చా తప్ప.. ఎన్నికల్లో పోటీ చేయట్లేదని స్పష్టం చేశారు. తాను ఇక్కడే ఉంటానని.. ప్రజలతో కలిసి పనిచేయడానికి ఇష్టపడతానని స్పష్టం చేశారు..

జగన్ సర్కారుపై ప్రధాని మోదీకి పవన్? కల్యాణ్? ఫిర్యాదు

టీ మీడియా, డిసెంబర్ 30, అమరావతి :
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగన్ సర్కారుపై ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో పేద ప్రజలకు నిర్మించి ఇచ్చే ఇళ్ల ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరిగిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ ఇళ్ల నిర్మాణం, పట్టాల పంపిణీపై ప్రభుత్వం రోజుకో ప్రకటన చేస్తోందని విమర్శించారు. భూ సేకరణలో వైసీపీ ఎమ్మెల్యేలు కీలకంగా వ్యవహరించారని, ఇందులో భారీగా అక్రమాలు జరిగాయని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కేంద్రం జోక్యం చేసుకుని సీబీఐతో విచారణ జరిపించాలని పవన్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన లేఖ రాశారు. ఐదు పేజీల ఈ లేఖలో జగన్ సర్కారుపై పలు ఆరోపణలు గుప్పించారు. పేదలకు ఇళ్ల నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు ప్రభుత్వం రూ.32,141కోట్ల నిధులను విడుదల చేసిందని పవన్ కల్యాణ్ చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కీలకంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలోనే భారీ అవినీతికి తెరతీశారని మండిపడ్డారు. గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించలేదని చెప్పారు. మొత్తంగా 6.68 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మాణం పూర్తవగా.. అందులో కేవలం 86,984 మందికి మాత్రమే అందించారని పవన్ కల్యాణ్ ఆరోపించారు.

స్విగ్గీ బాయ్ కుటుంబానికి రూ.2లక్షల సాయం

అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్:
అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తన మార్క్ పాలనతో దూసుకుపోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అన్ని వర్గాల ప్రజలకు దగ్గర అయ్యేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే నాలుగు నెలల క్రితం విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ డెలివరీ బాయ్ కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.2లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇచ్చిన మాట ప్రకారం కేవలం వారం రోజుల్లోనే ఆ కుటుంబానికి సీఎం ఆర్థిక భరోసా అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2లక్షల చెక్ ను శనివారం సచివాలయంలో బాధిత కుటుంబానికి అందించారు.డిసెంబర్ 23న గిగ్ వర్కర్స్‌తో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సమావేశం జరిగింది. ఆ సమావేశంలో నాలుగు నెలల క్రితం ఫుడ్ డెలివరీ కోసం వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ బాయ్ అంశాన్ని సీఎం ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఆ కుటుంబానికి ఏదైనా సాయం చేస్తుందని తాను ఎదురు చూశానని, కానీ బీఆరెస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆ కుటుంబ వివరాలు తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షలు ఆ కుటుంబానికి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.కేవలం వారం రోజుల్లో అధికారులు ఆ కుటుంబ వివరాలు తెలుసుకున్నారు. శనివారం బాధిత స్విగ్గీ బాయ్ కుటుంబాన్ని సచివాలయానికి పిలిపించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. ముఖ్యమంత్రి సాయం చేయడంపై ఆ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

33,558 దరఖాస్తులు స్వీకరణ

కలెక్టర్ ప్రియాంక అలా

టి మీడియా, డిసెంబర్ 30, పాల్వంచ :
ప్రజాపాలన మూడవ రోజు 64 గ్రామ పంచాయతీల్లోను, 23 మున్సిపల్ వార్డులలో నిర్వహించి 41124 గృహాల లబ్ధిదారుల నుండి 33558 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తున్నదని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. గ్రామసభలు సజావుగా, సక్రమంగా నిర్వహించుటకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారుల ద్వారా పర్యవేక్షణ చేపిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన ప్రజాపాలన 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో జరుగుతున్నట్లు చెప్పారు.

Name : Atkuri Anjani Sirisha.
Gotham : Harithasa
Sub caste : 6000 niyogi
Star : Ashwini..1 Padam.
Dob : 21-11-1999
Tob : 10.50 am
Pob: mummidivaram,Egdt
Height : 5.4'
Edn : M.B.A. at ISME, Bangalore.
Job : Asst. Trainee. Manager at Times of India , Bangalore
Salary : 7 L PA
Father's name : A.S.S.V.V.SESHAGIRI RAO, Business man, Amalapuram.
Contact number...9963382469
Mother's name : Vijaya Lakshmi, Govt. Teacher,
Siblings : Two younger sisters..
Native : Bheemanapalli,Egdt.

ఇజ్రాయెల్ బాంబు దాడిని ఖండించిన పినరయ్ విజయన్

టి మీడియా, డిసెంబర్ 30, తిరువనంతపురం :

కొన్ని నెలల నుంచి గాజాపై కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ బాంబుదాడులను కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఖండించారు. పాలస్తీనా ప్రజలను హతమార్చడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులను మానవత్వంపై దాడులుగానే విజయన్ అన్నారు. శనివారం 91వ శివగిరి తీర్థయాత్రను పినరయ్ విజయన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఏసుక్రీస్తు జన్మస్థలమైన బెత్లెహాంలో ఈసారి క్రిస్మస్ వేడుకలు లేవు. క్రిస్మస్ దీపాలు, నక్షత్రాలు లేవు. అయినా ఈ సమయంలో క్రిస్మస్ ఎలా జరుపుకుంటారు? ముఖ్యంగా పాలస్తీనా గురించి విన్నప్పుడు ముస్లిం విశ్వాసుల చిత్రాలే గుర్తుకువస్తాయి. అయితే గాజాలో క్రైస్తవ సంఘం కూడా నివశిస్తుంది. ఈసారి శాంతి సందేశాన్నిచ్చే క్రిస్మస్‌ను పాలస్తీనియన్లు జరుపుకోలేకపోయారు.' అని ఆయన అన్నారు. అలాగే శివగిరి మఠాన్ని స్థాపించిన నారాయణ గురు కూడా శాంతి సామరస్య సందేశాన్నే వ్యాప్తి చేశారని విజయన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'నారాయణ గురు ఇచ్చిన సందేశం యొక్క కాంతి ఆ మట్టికి చేరినట్లయితే.. రక్తం ఏరులా ప్రవహించేది కాదు' అని మానవత్వం గురించి నారాయణ గురు చేసిన బోధనలను విజయన్ నొక్కి చెప్పారు. శివగిరిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేరళ సహకార శాఖ ఆమంత్రి వి.ఎన్.వాసవన్, ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్, శ్రీనారాయణ ధర్మ పరిపాలన (ఎస్ఎన్‌డిపి) యోగం ప్రధాన కార్యదర్శి వెల్లపల్లి నటేశన్‌లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

జనవరి 1న నింగిలోకి పిఎస్ఎల్వి సి-58

టి మీడియా, డిసెంబర్ 30, సూళ్లూరుపేట :

అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు దీటుగా దూసుకుపోతున్న ఇస్రో 2024 జనవరి 1న మరో కీలక ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమయింది. శ్రీహరికోటలోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి పిఎస్-ఎల్వి-సి 58 రాకెట్ ప్రయోగిస్తున్నారు. దీని ద్వారా 480 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్‌ను, కేరళ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించిన ఒక కేజీ బరువున్న వీఐవై శాటును కూడా కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. గత ఏడాది వరసగా ఎనిమిది రాకెట్ల ప్రయోగాలు శ్రీహరికోట నుంచి శాస్త్రవేత్తలు విజయవంతంగా చేపట్టారు.

2024 కూడా సక్సెస్‌తో ఈ రాకెట్‌ను గురి తప్పకుండా విడిచి పెట్టాలని ఆశిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇస్రో సందర్శకులను ఆహ్వానించింది. ఆన్లైన్ ద్వారా షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి వీక్షకులను దరఖాస్తులు ఆహ్వానించింది. ఇదిలా ఉంటే ఐదేళ్ల జీవితకాలం కలిగిన ఎక్స్ పో శాటిలైట్ ఒక విభిన్నమైనది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎక్స్ కిరణాల ధ్రువనాన్ని అధ్యయనం చేయడం కోసం దీన్ని రూపొందించింది. బెంగళూరులోని యు.ఆర్ రావు శాటిలైట్ సెంటర్లో తయారుచేసిన ఈ ఉపగ్రహాన్ని ఇప్పటికే శ్రీహరికోటకు తీసుకొచ్చి రాకెట్‌లో అనుసంధానం పనులు చేపట్టారు. భూమికి 650 కిలోమీటర్ల తక్కువ దూరంలో పిఎస్ఎల్వి -సి 58 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని విడిచి పెట్టేలా ప్రణాళికలు రూపొందించారు. టెలిస్కోప్‌లాగా పని చేసే ఈ ఉపగ్రహ సేవలో మన దేశానికి ఎంతో ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. పిఎస్ఎల్వి -సి 58 రాకెట్ ప్రయోగం తర్వాత ఆ వెంటనే జి ఎస్ ఎల్ వి మార్కు- 2 ప్రయోగాన్ని కూడా ఇస్రో చేపట్టనుంది.

అభయహస్తం ద్వారా ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ

- కార్పొరేటర్ చిత్ర, సుబ్రహ్మణ్యం

టీ మీడియా, డిసెంబర్ 30,జవహర్నగర్ :

అభయహస్తం ద్వారా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అనూహ్య స్పందన కనిపిస్తుందని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని 17 వ డివిజన్ కార్పొరేటర్ పిలుపునిచ్చారు. శనివారం కార్పొరేషన్లోని 17 వ డివిజన్ లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ లోని ప్రజా పాలన కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. 17 వ డివిజన్ లో మూడవ రోజు 500, దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక రేడియంట్ పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత అధ్యాసంలో ప్రముఖ గణిత అవదాని అనంతప్ప మెమోరీ గూర్చి గణితంలో అవధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచానికి గణితాన్ని అందించినది భారతీయులే, సున్నాను భారతీయులు కనుగొనకుంటే ప్రపంచంలో గణితం ఇంత అభివృద్ధి చెందేది కాదు. గణితమును బాగా నేర్చుకున్న వారే మిగతా సబ్జెక్టుల విషయాలు కూడా సులభంగా అర్థమవుతాయి కాబట్టి గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డి రాములు యాదవ్, పాఠశాల కరస్పాండెంట్ రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతిమ, ద్వితీయ, తృతీయ, బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఆర్డిడి పి రాఘవేంద్ర,కలెక్టర్ ఎస్ సాయి భరత్, డిప్యూటీ కలెక్టర్ సి జ్ఞానేశ్వరి, డీఈవో బి రాహుల్, ఎంఈఓ ఏ జాహ్నవి, ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కార్తిక్ యాదవ్ మిగతా విద్యార్థులు టీచర్లుగా తమ యొక్క పాత్రను పోషించారు.

ప్రజాపాలన వల్ల ప్రజలకెంతో మేలు

- నిజమైన లబ్ధిదారుల కొరకే ప్రజా పాలన ప్రక్రియ
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, పెబ్బేరు:

ప్రజా పాలన వల్ల ప్రజలకు ఎంతో మేలని, నిజమైన లబ్ధిదారుల ఎంపిక కొరకే ఈ ప్రజాపాలన అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లి, యాపర్ల గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజల సౌలభ్యం కొరకేనని ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమం పై ప్రజలకు పాలనాధికారులకు ప్రజాప్రతినిధులకు పలుసూచన సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు స్వాతి, చంద్రకళ, ఉపసర్పంచులు మద్దిలేటి, రామకృష్ణ, ఎమ్మార్వో లక్ష్మి, ఎస్ఈఈ మేఘారెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువ నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పి.శివసాయి, సత్యనారాయణ, రాంరెడ్డి, అయ్యవారిపల్లి వేణు లక్ష్మణ్ రామచంద్రారెడ్డి, రమణ, ఎస్ఆర్ఐ హరిరాజు , యుగంధర్ రెడ్డి ,భరత్ రెడ్డి, సునీల్ కుమార్, బీరం రాజశేఖర్ రెడ్డి, కురుమూర్తి, శేషన్ననాయుడు, ముకుందం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అనుము చిన్న రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన

- కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

టీ మీడియా, డిసెంబర్ 30, ముత్తారం :

పెద్దపల్లి జిల్లా ముత్తార%శీ% మండలం ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనుము చిన్న రామస్వామి తండ్రి అనుము పోశాలు శుక్రవారం కరీంనగర్ హాస్పిటల్ లో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ జడ్పీటీసీలు నాగినేని జగన్ మోహన్ రావు ,చొప్పరి సదానందం,ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, సీనియర్ నాయకులు అనుము పెద్ద రామస్వామి, అలగం సంపత్, తాటిపాముల శంకర్,కోల విజయ్,చల్ల సదయ్య, తమ్మిశెట్టి నవీన్,తడవేన శంకర్, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేలను వెంటాడుతున్న వివాదాలు..

- కొనసాగుతున్న కేసు లు

టి మీడియా, డిసెంబర్ 30, హైద్రాబాద్ :

తెలంగాణలో మాజీ ఎమ్మెల్యేలకు కేసుల భయం పట్టుకుంది. గతంలో వచ్చిన ఆరోపణలపై కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆయా మాజీ ప్రజా ప్రతినిధులపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు మాజీ ప్రజా ప్రతినిధులపై కేసులు నమోదు కాగా, మరో తాజా మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పలు వివాదాలు అప్పటి ప్రజా ప్రతినిధులను వెంటాడుతున్నాయి. అయితే అప్పటి ప్రభుత్వం అధికారంలో ఉన్న కారణంగా కేసులో నమోదు చేసేందుకు పోలీసులు సైతం కాస్త వెనుకడుగు వేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రోజు నుండి మాజీ ఎమ్మెల్యేలపై ఇప్పటికే పలుచోట్ల కేసులు నమోదు అవుతున్న విషయం తెలిసిందే..!మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డిపై ఏకంగా అట్రాసిటీ కేసు నమోదు చేశారు షామీర్‌పేట్ పోలీసులు. ఒక భూమికి సంబంధించిన వ్యవహారంలో తమను మోసం చేశారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై బాధితులు పోలీసులను ఆశ్రయించారు. అయితే, మొదట మల్లారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీంతో కోర్టును ఆశ్రయించాడు బాధితుడు. కోర్టు సిఫారసుతో షామీర్‌పేట్ పోలీసులు కదిలారు. కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తనపై నమోదైన కేసు కేవలం రాజకీయ ఉద్దేశపూర్వకంగానే నమోదు చేశారంటూ ఆ కేసు కొట్టేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు ఎమ్మెల్యే మల్లారెడ్డి. ప్రస్తుతం ఈ కేసు హైకోర్టు పరిధిలో ఉంది.ఇక తాజాగా ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ ప్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో పాటు నలుగురు మాజీ అధికారులపై కేసు నమోదు చేశారు. తనని కులం పేరుతో దూషిస్తున్నారంటూ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రవంతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రతి గతంలో తనకు మున్సిపల్ చైర్ పర్సన్ పదవి దక్కటానికి 2.5 కోట్లు రూపాయలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. ఆ తర్వాత తనను చైర్ పర్సన్ పదవి నుండి దింపి, వైస్ చైర్మన్ కు తన బాధ్యతలు అప్పజెప్పేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారని ఆమె ఆరోపించారు. దీంతోపాటు ప్రతిసారి తనను కులం పేరుతో దూషించారని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు, అంతేకాదు మాజీ రంగారెడ్డి కలెక్టర్ అమోయ్ కుమార్ పై కేసు నమోదు చేశారు ఇబ్రహీంపట్నం పోలీసులు., తాజాగా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఒక భూ వివాదానికి సంబంధించి జీవన్ రెడ్డితో సామ దామోదర్ రెడ్డికి మధ్య కొన్ని నెలల పాటు వివాదం కొనసాగుతుంది. అయితే కొద్దిరోజుల క్రితం సామ దామోదర్ రెడ్డి మొబైల్ ఫోన్లకు పలువురు అగంతకులు చంపేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారు. దీంతో రాజేంద్రనగర్ పోలీసులను ఆశ్రయించాడు బాధితుడు సామ దామోదర్ రెడ్డి. తనకు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పైనే అనుమానం ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ప్రస్తుతం జీవన్ రెడ్డిపై కేసు నమోదు చేయని పోలీసులు కేవలం బాధితుడికి వచ్చిన సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

సొంత నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం ఫోకస్..

- కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

టీ మీడియా, డిసెంబర్ 30,కొడంగల్ :

తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగు అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రత్యేక కార్యాచరణను రూపొందించారు. ఇందులో భాగంగా కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అథారిటీకి వెంటనే స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో ఆయన సొంత నియోజకవర్గం గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం కావడంతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ప్రత్యేక అభివృద్ధి కోసం %భూాణూా% ఏర్పాటు అయ్యింది. దీనికి వికారాబాద్ జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాల్లో మౌళిక వసతులు, విద్యా, ఆరోగ్య రంగాల్లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం, యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు వంటి ప్రోగ్రామ్‌లను నిర్వహించనున్నారు. ఇందు కోసం ఇక్కడ ప్రత్యేకంగా చేపట్టనున్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే ఉద్దేశంతోనే కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. కొడంగల్ కేంద్రంగా %భూాణూా% పని చేయనుంది. కొడంగల్, వికారాబాద్, నారాయణ్ పేట్ ప్రాంతాల అభివృద్ధి కోసం %భూాణూా% ఏర్పాటు చేసిన ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని బలంగానే ప్రస్తావించడంతో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రణాళికలు వేగంగా కదలుతున్నాయి.

బిసి గురుకులాల పనివేళలు మార్చాలి

- టిఎస్ యుటిఎఫ్ పెద్దపల్లి జిల్లా శాఖ డిమాండ్

టీ మీడియా, డిసెంబర్ 30, పెద్దపల్లి :

మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సంక్షేమ గురుకుల విద్యాలయాల పనివేళలను ఇతర సంక్షేమ గురుకుల విద్యాలయాలతో సమానంగా మార్పు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాంపల్లి లక్ష్మణ్, గద్దె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పెద్దపెల్లి లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు అనుకూలంగా పనివేళలు మార్చినప్పటికీ, బిసి గురుకులాల్లో మార్చకుండా ఏకపక్ష వైఖరితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. టిఎస్ యుటిఎఫ్ కు అనుబంధంగా బిసి గురుకుల ఉపాధ్యాయుల విభాగం రాష్ట్ర కమిటీ లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ బీసీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు బొజ్జ సురేష్ ఎన్నిక పట్ల టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలియజేయడం జరిగింది. మరియు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యదర్శి బొజ్జ సురేష్ మాట్లాడుతూ.. గురుకుల ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం తగ్గించాలని, శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని, పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్, కోశాధికారి గట్టు శ్రీనివాస్, కార్యదర్శులు నరసయ్య గౌడ్, కుమారస్వామి, రాజయ్య, బొజ్జ సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

టి మీడియా, డిసెంబర్ 30,ఖమ్మం :

యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈ.సి.ఈ. మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు దీటుగా తమ కళాశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పలు బహుళజాతి కంపెనీలైన ఇన్ఫోసిస్, ఐ.సి.టి. అకాడమీలతో యమ్.ఒ.యు. ఒప్పందాలను కుదుర్చుకొని ఆయా కంపెనీలతో విద్యార్థులు ప్లేస్మెంట్లు సాధించేందుకు అవసరమైన శిక్షణలు, అవగాహనా కార్యక్రమాలతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు గత సంవత్సరం ఇటువంటి విదానాల వల్ల రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్లు సాధించటం గర్వకారణం అన్నారు. తమ కళాశాలలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులను ఏర్పాటు చేసి విద్యాబోధన గావిస్తునట్లు పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. దీనితో పాటు కళాశాలలో మంచి స్నేహితులను ఎంచుకొని వారి సలహాలు, సూచనలతో పాటు సీనియర్ల తో సత్సంబందాలు కలిగి వారి సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. అదే విధంగా కళాశాలకు విధిగా హాజరవుతూ అధ్యాపకులు బోదించే అంశాలను నేర్చుకోవాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. తమ కళాశాలలో నూతన సాంకేతికతకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణం రూపొందించామని తెలిపారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా వారి పిల్లలను తయారు చేసేందుకు యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సమాజంలో చదువుతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా తమ కళాశాలలో బోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా కార్యక్రమం సందర్భంగా ఇటీవల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పలు క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మూడవ రోజుకు చేరిన ప్రజాపాలన దరఖాస్తులు

టీ మీడియా, డిసెంబర్ 30, పెబ్బేరు:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ శనివారంతో మూడో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేసిన 12 కౌంటర్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులు 665, ఇతర దరఖాస్తులు 77 నమోదైనట్లుగా మున్సిపల్ కమిషనర్ కె.ఆదిశేషు తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తు కొరకు ఎలాంటి రేషన్ కార్డు అవసరం లేదని, రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకునేందుకు అర్హులేనని కమిషనర్ ఆదిశేషు పట్టణ ప్రజలకు సూచించారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

టీ మీడియా, డిసెంబర్ 30, మహానంది :

మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తానంగి విమలేశ్వరి అనే వివాహిత అదృశ్యమైందని గడివేములకు చెందిన ఆమె తండ్రి చిన్న ఓబులేసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. తానంగి రవి అనే వ్యక్తితో 24 సంవత్సరాల క్రితం వివాహమైందని, వీరికి ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు. అయితే రవితో పాటు అతని తల్లిదండ్రులు, తమ్ముడు, అందరూ కలిసి కుటుంబంలో వేధింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. ఈమె ఈనెల 28వ తేదీన కనిపించకుండా పోయిందని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే

- చట్టపరమైన చర్యలు తప్పవు
- ఎస్సై రాజశేఖర్

టీ మీడియా, డిసెంబర్ 30, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ ఆదేశాల మేరకు 2023 వ సంవత్సరం డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుంది.కావున వాహనదారులు తమ ఇంటి వద్దనే కుటుంబ స్వభ్యులతో ఆనందంగా వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వం వాహన చాలన్ ల విషయంలో ఇచ్చిన రాయితీలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని ఆర్కెపి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లల్లకు చేరుకోవాలని, రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడవద్దని,ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100 కి కాల్ చేసి చెప్పాలన్నారు.మైనర్ యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదని పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయరాదు. రోడ్లపై కేకులు కట